RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

5 అక్టోబర్ 2022

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :218

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.







## మునుగోడు ఉపఎన్నికపై సీఎం కేసీఆర్ రివ్యూ

### నేడు టీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించే ఛాన్స్..!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉపఎన్నికపై సీఎం కేసీఆర్ రివ్యూ నిర్వహిస్తున్నారు. జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావుతో కలిసి అభ్యర్థి ఎంపికపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. రేపు అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితి, ఇప్పటికే వచ్చిన సర్వేలపై కూడా మంత్రులతో కేసీఆర్ చర్చిస్తున్నారు. అటు ప్రచార బాధ్యతలను కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డికి అప్పగించారు. నియోజకవర్గాన్ని 86 యూనిట్లుగా విభజిస్తున్నామని, ఒక్కో యూనిట్?కి ఒక్కో ఎమ్మెల్యే ఇంచార్జ్?గా ఉంటారని టీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇంచార్జ్?లుగా నియమితులైన వారంతా దసరా తర్వాత తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లాలని అధిష్టానం ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రతి ఎమ్మెల్యే 20 మంది అనుచరులతో గ్రామాలకు వెళ్లాలని.. మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. కేటీఆర్, హరీష్ రావు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించనున్నారు.



## నేడు హైదరాబాద్ వ్యాప్తంగా వేడుకలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీగా మారుస్తున్న నేపథ్యంలో బుధవారం హైదరాబాద్ లో జోరుగా సంబరాలు చేస్తున్నామని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ తెలిపారు. సోమవారం తెలంగాణ భవన్‌లో పార్టీ నగర ఎమ్మెల్యేలు, ఇతర నేతలతో వారు సమావేశమయ్యారు. బుధవారం ఉదయం 11 గంటలకు టీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం సీఎం కేసీఆర్ జాతీయ పార్టీ ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన చేస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ ఆవరణతో పాటు నగరంలోని అన్ని డివిజన్‌లలో భారీ ఎత్తున వేడుకలు నిర్వహిస్తామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆహ్వానం పొందిన 283 మందితో పాటు

వివరాలు 2లో..

## దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మ స్థాపనకు నిదర్శనం గా, విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని సీఎం కేసీఆర్ అన్నారు. దసరా రోజున శుభసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందు కుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. అనతికాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన తెలంగాణ పాలన,

వివరాలు 2లో..

## మరోసారి బాలిస్టిక్ మిస్సైల్‌ను పరీక్షించిన ఉత్తర కొరియా



- బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన ఉత్తర కొరియా
- జపాన్ మీదుగా వెళ్లి పసిఫిక్ మహాసముద్రంలో పడిన వైనం
- ప్రజలను అప్రమత్తం చేసిన జపాన్
- సంయుక్త సైనిక విన్యాసాలు చేపట్టిన అమెరికా, జపాన్
- మరోసారి బాలిస్టిక్ మిస్సైల్‌ను పరీక్షించిన ఉత్తర కొరియా

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** : ఉత్తర కొరియా మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. ఆ దేశం మరోసారి బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిందని మంగళవారం దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఉత్తర కొరియా తూర్పు వైపున జపాన్ గగనతలం మీదుగా గుర్తు తెలియని బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాప్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, జపాన్ కోస్ట్‌గార్డ్ సైతం ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం చేపట్టినట్లు ధ్రువీకరించింది. ఈ క్రమంలో అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించింది. సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని ప్రజలకు సూచించింది. ఉత్తర కొరియా మిస్సైల్ ప్రయోగంపై జపాన్

వివరాలు 2లో..




శుభ తెలంగాణ పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు విజయదశమి శుభాకాంక్షలు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మా పత్రిక కార్యాలయానికి నేడు సెలవు. కావున పునద్దర్శనం 07.10.2022.


## కేటీఆర్ కుటుంబం, 4కోట్ల ప్రజల మధ్య జరుగుతున్న ఎన్నిక



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నిక కేటీఆర్ కుటుంబానికి 4 కోట్ల మంది ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధమని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మాటలను జనం ఎవరూ నమ్మడం లేదని చెప్పారు. అధికారపార్టీకి బుద్ధి చెప్పేందుకు మునుగోడు ప్రజలు సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారని రోజగోపాల్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. మునుగోడు ఉప ఎన్నిక పదవి కోసం వచ్చిన ఎన్నిక కాదని, ప్రజల తరరాత మార్చే ఎన్నిక అని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇది పార్టీల మధ్య పోరు కాదని, ఆత్మగౌరవం కోసం వచ్చిన ఎన్నిక అని చెప్పారు. ఒక కుటుంబం చేతిలో చిక్కుకున్న తెలంగాణను రక్షించేందుకు, వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు బీజేపీకి ఓటేయాలని రాజగోపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## మరో రెండు రోజులు తెలుగు రాష్ట్రాలకు వర్షాలు



వచ్చే మూడు రోజులు దేశంలోని 9 రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్, ఛత్తీస్ ఘఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో పశ్చిమ బెంగాల్ లోని కోస్తా జిల్లాలైన పుర్బా, పశ్చిమ మేదినీపూర్ లో ఇవాళ్టి నుంచే వానలు పడ్తాయని ప్రకటించింది. డార్జిలింగ్, కలింపాంగ్ ప్రాంతాల్లో రేపటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్ కుమాన్, గర్వాల్ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ జారీ చేశారు. అల్ప పీడన ప్రభావంతో వచ్చే రెండు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో వానలు పడ్తాయని అధికారులు తెలిపారు.

## ప్రస్తుత సంక్షోభాన్ని సైనిక చర్యతో పరిష్కరించలేరు

### జెలెన్ స్కీతో ఫోన్ లో సంభాషించిన ప్రధాని మోదీ

- ఉక్రెయిన్ అధ్యక్షుడితో మాట్లాడిన మోదీ
- చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచన
- శాంతి ప్రయత్నాలకు భారత్ సిద్ధమని వెల్లడి
- అణుకేంద్రాల భద్రతపై ఆందోళన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్ స్కీతో ఫోన్ లో సంభాషించారు. ప్రస్తుత సంక్షోభానికి ఎలాంటి సైనిక పరిష్కారం లేదని, చర్చలు, దౌత్యమార్గాల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని హితవు పలికారు. ఎలాంటి శాంతి ప్రయత్నాలకైనా భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు. ఐక్యరాజ్యసమితి నియమావళి, అంతర్జాతీయ చట్టం, అన్ని దేశాల ప్రాదేశిక, సార్వభౌమత్వాన్ని గౌరవించడం ముఖ్యమని సూచించారు. అంతేకాదు, ఉక్రెయిన్ లో ఉన్న అణుకేంద్రాల భద్రత పట్ల కూడా

వివరాలు 2లో..



## కాల్ సెంటర్ల ఫ్రాడ్ : 105 చోట్ల సీబీఐ రైడ్స్


**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశంలోని 87 ప్రాంతాల్లో ఉన్న కాల్ సెంటర్లపై సీబీఐ ఆకస్మిక దాడులు చేసింది. మరో 18 ప్రాంతాల్లోని కాల్ సెంటర్లలో ఆయా రాష్ట్రాల పోలీసులు సోదాలు చేశారు. మొత్తంగా దేశంలోని 105 చోట్ల కాల్ సెంటర్లు

వివరాలు 2లో..

## ఫిజిక్స్‌లో ముగ్గురు శాస్త్రవేత్తలకు 'నోబెల్'

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భౌతిక శాస్త్ర (ఫిజిక్స్) విభాగంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ ప్రైజ్ ను ప్రకటించారు. 2022 సంవత్సరానికి గానూ ఫిజిక్స్ విభాగంలో అలెన్ యాస్పెక్ట్ (ఫ్రాన్స్), జాన్ ఎఫ్.క్లాజర్ (అమెరికా), యాంటోన్ జీలింగర్ (ఆస్ట్రియా)లను నోబెల్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈవిషయాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అధికారికంగా ప్రకటించింది. ఫోటాన్ల లో చిక్కుముడులు, బెల్ సిద్ధాంతంలో అసమానతలు,క్వాంటమ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ లో పరిశోధనలు

వివరాలు 2లో..




## 50 మంది ప్రయాణికులతో లోయలో పడ్డ బస్సు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం జరిగింది. దాదాపు 50 మందితో వెళ్తున్న బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. పౌరీ గర్వాల్ జిల్లా సిండి గ్రామ శివారులోని రిఖ్నిఖాల్, బీరో ఖాల్ రోడ్డు వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను ప్రారంభించారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ

వివరాలు 2లో..

# ఫిజిక్స్‌లో ముగ్గురు శాస్త్రవేత్తలకు 'నోబెల్'

-మొదటి పేజి తరువాయి

జరిపి కొంగొత్త విషయాలను గుర్తించినందుకుగానూ వారిని నోబెల్ కు ఎంపిక చేసినట్లు తెలిపింది.

**వైద్య రంగంలో స్వాంటె పాబోకు నోబెల్**

ఇక అంతకుముందు రోజు (సోమవారం) వైద్య రంగంలో నోబెల్ ప్రైజ్ ను ప్రముఖ శాస్త్రవేత్త స్వాంటె పాబోకు ప్రకటించారు. మానవ పరిణామ క్రమంతో పాటు అంతరించిపోయిన హోమినిన్ జన్యువులకు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ పాబోకు ఈ పురస్కారం దక్కింది. 67 ఏళ్ల స్వాంటె పాబో.. పరిణామ జన్యుశాస్త్రంపై పరిశోధనలు చేస్తూ పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. స్వాంటె పాబో తండ్రి కార్ల్ సనె బెర్గ్ స్ట్రోమ్ కూడా 1982లో వైద్యరంగంలోనే నోబెల్ బహుమతి అందుకోవడం విశేషం.

**నోబెల్ ప్రైజ్ గురించి..**

నోబెల్ బహుమతి గ్రహీతలకు 10లక్షల స్వీడిష్ క్రోనర్ (సుమారు 9లక్షల డాలర్లు) నగదు అందిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నారు. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఏటా ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు.

# ప్రస్తుత సంక్షోభాన్ని సైనిక చర్యతో పరిష్కరించలేరు

-మొదటి పేజి తరువాయి

భారత్ ఆలోచిస్తుందని, అలాంటి అణుకేంద్రాలకు ముప్పు వాటిల్లితే ప్రజలపైనా, పర్యావరణపరంగా కలిగే పర్యవసానాలు దారుణంగా ఉంటాయని తెలిపారు. ఈ టెలిఫోన్ సంభాషణలో భాగంగా, భారత్–ఉక్రెయిన్ ద్వైపాక్షిక అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి.

# 50 మంది ప్రయాణికులతో లోయలో పడ్డ బస్సు

-మొదటి పేజి తరువాయి

స్పందించారు. "ఈ ప్రమాద ఘటన దురదృష్టకరం. దీనిపై విపత్తు నిర్వహణ విభాగం అధికారులతో మాట్లాడాను. తక్షణ సహాయక చర్యలను వేగవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటాం" అని పేర్కొంటూ ఆయన ట్వీట్ చేశారు.

# దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్

-మొదటి పేజి తరువాయి

దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ స్ఫూర్తితో దేశం ప్రగతిబాటలో నడువాలని సీఎం ఆకాంక్షించారు. విజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించాలని సీఎం కేసీఆర్ ప్రార్థించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని దసరా సందర్భంగా సీఎం కేసీఆర్ కోరుకున్నారు.

# కాల్ సెంటర్ల ఫ్రాడ్ : 105 చోట్ల సీబీఐ రైడ్స్

-మొదటి పేజి తరువాయి

లక్ష్యంగా ఏకకాలంలో రైడ్స్ జరగడం కలకలం రేపింది. ఎందుకీ దాడులు జరుగుతున్నాయి ? అనే దానిపై సర్వత్రా చర్చ మొదలైంది. ఇటీవల అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్బీఐ) , ఇంటర్ పోల్ ల నుంచి సీబీఐకి ఒక సమాచారం అందింది. "భారత్ లోని కొన్ని కాల్ సెంటర్లు సైబర్ నేరాలుగా అడ్డాలుగా మారాయి. వాటి నుంచి అమెరికా పౌరులను మోసగించే కాల్స్ వస్తున్నాయి. ప్రధానంగా ఆర్థికంగా చీటింగ్ చేసేలా ఆ కాల్స్ ఉంటున్నాయి" అని సీబీఐకి ఆ సంస్థలు తెలిపాయి. ఇంటర్ పోల్, ఎఫ్బీఐ ఇచ్చిన సమాచారం ఆధారంగా పలు కాల్ సెంటర్లపై సీబీఐ రైడ్స్ చేసింది. ఢిల్లీ, అండమాన్ నికోబార్, పంజాబ్, చండీగఢ్, రాజస్థాన్, అస్సాం, కర్ణాటక రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల్లో రైడ్స్ జరిగినట్లు తెలుస్తోంది. ఇటీవల రాజస్థాన్ లోని రాజ్ సమంద్ ప్రాంతంలోని ఒక కాల్ సెంటర్ పై పోలీసులు దాడి చేయగా.. 1 కేజీ బంగారం, 50 మిలియన్ డాలర్ల నగదు లభించింది. ఫోన్ కాల్స్ తో ప్రజలను మోసగిస్తున్న మరో రెండు కాల్ సెంటర్లను పుణె, అహ్మదాబాద్ నగరాల్లో గుర్తించారు.

# మరోసారి బాలిస్టిక్ మిస్సైల్‌ను పరీక్షించిన ఉత్తర కొరియా

-మొదటి పేజి తరువాయి

ప్రధాని కిషిదా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. అణ్వాయుధాలు కలిగి ఉన్న ఉత్తర కొరియా ఈ ఏడాది రికార్డు స్థాయిలో పరీక్షలు నిర్వహించింది. గతవారం నాలుగుసార్లు స్వల్ప శ్రేణి బాలిస్టిక్ మిస్సైల్‌ను పరీక్షించింది. దక్షిణ కొరియా, అమెరికా, జపాన్‌తో కలిసి సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహించడంతోపాటు ఆ దేశంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ పర్యటించడంతో ఆగ్రహానికి గురైన ఉత్తర కొరియా వరుసగా క్షిపణులను పరీక్షిస్తున్నది. అయితే, ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ మరో అను పరీక్షకు సిద్ధమవుతున్నారని దక్షిణ కొరియా, అమెరికా వర్గాలు గత కొద్ది నెలలుగా హెచ్చరిస్తున్నాయి. అక్టోబర్ 16న జరుగబోయే చైనా పార్టీ కాంగ్రెస్ తర్వాత జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఓటమి భయంతోనే 80 మంది ఎమ్మెల్యేలను పంపుతుండు

సీఎం కేసీఆర్ కు మునుగోడు ఉప ఎన్నిక భయం పట్టుకుందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మునుగోడు ఎన్నికల స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే 80 మంది ఎమ్మెల్యేలను మునుగోడుకు పంపుతున్నారని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంటే కేసీఆర్ ఎందుకంత భయపడుతున్నారని అన్నారు. ఇంటలిజెన్స్, సర్వే రిపోర్టుల్లో ఓడిపోతామని తెలిసే ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని వివేక్ వెంకస్వామి చురకలంటించారు. జాతీయ పార్టీ పేరుతో కేసీఆర్ డ్రామాలాడుతున్నాడని ఆయన మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే మునుగోడులో పథకాలు అమలవుతున్నాయని, ఇక్కడ గెలుపు కోసమే కేసీఆర్ కొత్త కొత్త స్కీంలు తెస్తున్నారని అన్నారు. మునుగోడులో గెలిచేది బీజేపీయేనని సర్వేలు చెబుతున్నాయని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని వివేక్ వెంకటస్వామి అన్నారు. నియోజకవర్గ మహిళలంతా బీజేపీ వైపే మొగ్గుచూపుతున్నారని చెప్పారు. గెలుపు కోసం స్టీరింగ్ కమిటీ సభ్యులు మండల ఇంఛార్జులతో కలిసి పని చేస్తున్నామని వివేక్ వెంటస్వామి స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నిక రూపంలో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.




# మునుగోడు ఎన్నికల్లో మూకుమ్మడి నామినేషన్లు ఖాయం... రెడీ అవుతున్న వీఆర్ఏలు

- సమస్యల పరిష్కారం కోసం రోజుల తరబడి నిరాహార దీక్షలు చేస్తున్న వీఆర్ఏలు
- ప్రభుత్వ తీరుకు నిరసనగా మునుగోడు ఉప ఎన్నికలో నామినేషన్లు వేయాలని నిర్ణయం
- వీఆర్ఏల బాటలోనే లారీ డ్రైవర్స్ అసోసియేషన్, భూ నిర్వాసితులు



నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికలో భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం రోజుల తరబడి నిరాహార దీక్షలు చేస్తున్న విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు (వీఆర్ఏ)లు ఉప ఎన్నికల్లో తమ కుటుంబ సభ్యులతో మూకుమ్మడిగా నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. వీఆర్ఏలతో పాటు లారీ డ్రైవర్స్ అసోసియేషన్, భూ నిర్వాసితులు కూడా మునుగోడు ఉప ఎన్నికల్లో మూకుమ్మడిగా నామినేషన్లు వేసే దిశగా కదులుతున్నారు. ఫలితంగా మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు కానున్నాయి. గతంలో కూడా టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పోటీ చేసిన నిజామాబాద్ లోక్ సభ స్థానానికి పసుపు రైతులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

# గ్రూప్ 1 ప్రిలిమ్స్‌పై అధికారులతో టీఎస్పీఎస్సీ చైర్మన్ సమీక్ష




అక్టోబర్ 16న గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష జరగనుంది. పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎగ్జామ్ ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పరీక్షకు వారం రోజుల ముందు https://www.tspsc.gov.in ద్వారా అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. మొత్తం 503 పోస్టులకు 3 లక్షల 80 వేల 202 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ స్థాయి పోస్టులు ఉండడంతో గ్రూప్-1 కు దరఖాస్తుల వెల్లువ కొనసాగింది. ఒక్కో పోస్టుకు సగటున 756 మంది పోటీ పడుతున్నారు.

జనవరి లేదా ఫిబ్రవరీలో గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించే అవకాశమున్నట్లు టీఎస్పీఎస్సీ తెలిపింది. గ్రూప్ -1 లోని 503 పోస్టుల్లో 225 మహిళలకు రిజర్వు అయ్యాయి. వీటికి 1,51,192 మంది దరఖాస్తు చేయగా.. ఒక్కో పోస్టుకు సగటున 672 మంది పోటీపడుతున్నారు. ఇక దివ్యాంగుల కేటగిరీలో గల 24 పోస్టులకు 6105 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒక్కో పోస్టుకు 254 మంది పోటీలో ఉన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక ఇదే మొదటి గ్రూప్-1 రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్.

# నేడు హైదరాబాద్ వ్యాప్తంగా వేడుకలు

-మొదటి పేజి తరువాయి

టీఆర్ఎస్ ఆవిర్భావ సమయంలో ఉన్న ఉద్యమ నేతలనూ పిలవాలని పలువురు నాయకులు మంత్రులకు సూచించగా.. పార్టీ అధినేత దృష్టికి విషయం తీసుకెళ్తామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేశ్, సాయన్న, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, కార్పొరేషన్‌ల చైర్మన్‌లు రావుల శ్రీధర్ రెడ్డి, అయాచితం శ్రీధర్, గజ్జెల నగేశ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉపఎన్నిక బరిలో ప్రజాశాంతి పార్టీ



మునుగోడు ఉపఎన్నికలో ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుందని.. త్వరలోనే అభ్యర్థిని ప్రకటిస్తామని కేఏ పాల్ తెలిపారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ను ఓడించి.. ప్రజాశాంతిని గెలిపించాలని కోరారు. ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో లక్ష ఉద్యోగాలు ఇవ్వకపోతే తనను అరెస్టు చేయాలని సవాల్ విసిరారు. గతంలో ఏ సీఎం చేయని అవినీతిని కేసీఆర్ చేస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ పీస్ మీటింగ్?కు పర్మిషన్ ఇవ్వకుండా తుగ్లక్ పాలన సాగిస్తున్నారని కేఏ పాల్ విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చి.. జనానికి తిండి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాలకు కేసీఆర్?కు విరోధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గతంలో టీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి డబ్బులు ఇచ్చానని పాల్ తెలిపారు. మహాత్మ గాంధీతో కేసీఆర్ పోల్చుకోవడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. 2024లో కేసీఆర్ ఒక్క ఎంపీ సీటైనా గెలుస్తాడా అని ప్రశ్నించారు. సిరిసిల్లలో కేసీఆర్, కేటీఆర్?లు తనపై దాడులు చేయించారని ఆరోపించారు.

# ఆ 19 మున్సిపాలిటీలకు రూ. 2 కోట్ల చొప్పున నిధులు : మంత్రి కేటీఆర్

**హైదరాబాద్ :** అద్భుతంగా పురోగతి సాధిస్తున్న గ్రామాలు, పట్టణాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉన్నదని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించిన 19 మున్సిపాలిటీలకు రూ. 2 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ నిధులను ప్రత్యేకంగా పారిశుధ్యం కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు– 2022 సాధించిన మున్సిపాలిటీల ప్రజాప్రతినిధులు, కమిషనర్ల అభినందన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బడంగ్‌పేట్, కోరుట్ల, సిరిసిల్ల, తుర్కయాంజాల్, గజ్వేల్, వేములవాడ, ఘట్‌కేసర్, కొంపల్లి, హుస్నాబాద్, ఆదిభట్ల, కొత్తపల్లి, చండూర్, నేరేడుచర్ల, చిట్యాల, భూత్‌పూర్, అలంపూర్, పీర్జాదిగూడ, కోరుట్లకు నిధులు మంజూరు చేయనున్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించిన వారికి అభినందనలు. ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలన్నారు. దేశంలోనే అత్యధికంగా అవార్డులు సాధించి రెండవ స్థానంలో తెలంగాణ నిలిచిందన్నారు. ఈ అవార్డులు సాధించేందుకు కింది స్థాయిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికురాలి నుంచి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి దాక అందరూ కలిసి ఒకే రకమైన ఆలోచన విధానంతో పనిచేయడం వల్లనే సాధ్యమైనది. జాతీయస్థాయిలో ఇంత గొప్ప గుర్తింపు లభించిందని ప్రశంసించారు.



**వారే అవార్డులు ఇస్తారు.. వారే విమర్శిస్తారు..**

20 ఉత్తమ గ్రామాల్లో 19 తెలంగాణలోనే ఉన్నాయని కేంద్రం చెబుతున్నదని కేటీఆర్ పేర్కొన్నారు. పట్టణాలకు అవార్డులు ప్రకటిస్తే దేశంలో రెండో స్థానంలో తెలంగాణలో నిలిచింది. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోకెల్లా అత్యుత్తమమైన రాష్ట్రం తెలంగాణ అని కేంద్రమే చెబుతుంది. కానీ ఇక్కడ పరిపాలన సరిగా లేదని అబద్దాలను చెబుతుంది కూడా కేంద్రంలోని నాయకులే. అయితే ఇలాంటి అర్థరహిత విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఒకవైపు అవార్డులు, రివార్డులతో పాటు ప్రజల ప్రశంసలు వస్తున్నాయని పేర్కొన్నారు.

**జపాన్, సింగపూర్‌కు స్టడీ టూర్‌కు పంపిస్తాం..**

తెలంగాణలో స్థానిక సంస్థల విధులను నిర్ణయించడం, నిధులు మంజూరు చేయడం వల్లనే ఇంత ప్రగతి సాధ్యమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో, మునిసిపాలిటీలో నర్సరీ ఉన్న ఏకైక రాష్ట్రము తెలంగాణ అని గర్వంగా చెప్పవచ్చు. ఈ రోజు తెలంగాణలోని పట్టణాలు, గ్రామాలు గొప్పగా మారాయి. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ వల్ల ఎంతో మంది అద్భుతమైన మహిళా నాయకులు పురపాలికలకు నాయకత్వం వహిస్తున్నారని గుర్తు చేశారు. అవార్డులు సాధించిన ఈ 19 పూరపాలికలకు చెందిన చైర్పర్సన్లను, కమిషనర్లను, అడిషనల్ కలెక్టర్లను స్టడీ టూర్‌కు పంపించి, మరిన్ని ఉత్తమ పద్ధతులపైన అధ్యయనం చేసేందుకు అవకాశం కల్పిస్తాం. ఇందులోంచి పదిమందిని ఎంపిక చేసి జపాన్, సింగపూర్ కు అధ్యయనానికి పంపిస్తామని కేటీఆర్ తెలిపారు. పట్టణాలను ప్రజలు మాది అని భావించినప్పుడే అవి అద్భుతంగా అభివృద్ధి సాధిస్తాయి. ఆ దిశగా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని కేటీఆర్ సూచించారు.

## కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు....



**(శుభ తెలంగాణ /చెర్లపల్లి)**చెర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దసరా విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. బొంతు శ్రీదేవి యాదవ్ ఒక సందేశంలో, "నవరాత్రి పండుగ మనల్ని ఆనందం మరియు ఆనందాల స్ఫూర్తితో పునరుజ్జీవింపజేస్తుంది, సత్యం మాత్రమే మన రాష్ట్ర విశ్వాసం మరియు పండుగను జరుపుకునేటప్పుడు, వ్యాప్తి చెందుతున్న వ్యాధులతో సహా అన్ని చెడులపై పోరాడటానికి మనం సమిష్టిగా ప్రయత్నించాలి. వైరస్‌లు, పర్యావరణ ప్రమాదాలు మరియు పచ్చటి మరియు ఆరోగ్యకరమైన పొరుగు ప్రాంతాలను సృష్టించడం."దసరా పండుగను సంతోషంగా జరుపుకునే సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదాలు ప్రసాదించాలని నేను ప్రార్థిస్తున్నాను. దసరా పండుగ చెడుపై దైవిక శక్తుల విజయానికి చిహ్నం. ఎంతటి దుర్మార్గుడైనా విజయం మన జగన్మాతకే దక్కుతుంది...

## రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బి ఎస్ పి పార్టీ రాష్ట్ర నాయకులు సిద్దు రావణ్ ....



**(శుభ తెలంగాణ)** రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధూ రావణ్‌జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు ముఖ్యంగా బహుజనులకు హిందువులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పండగ అందరి కోరికలను తీర్చి కొత్త పుంతనాలతో ముందడుగు వేయాలని జమ్మి ఆకు దానికి ఇలాంటి జీవితాన్ని కొనసాగిస్తూ ముందు చూపుతో వెళ్లాలని మనసా వాచా కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు.ఈ పర్వదినం నుండి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ ప్రజల హృదయాల్లో మంచి ఆదరణ పొందాలని నియోజకవర్గంలో ఒక బలమైన శక్తిగా ఎదగాలని దీనికి ప్రజలందరూ దీవించాలని ఆకాంక్షించారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు నీరుకొండ సతీష్ బాబు....



**(శుభ తెలంగాణ/ఏఎస్ రావు నగర్)**ఉప్పల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. నీరుకొండ సతీష్ బాబు తన సందేశంలో మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పండుగ దసరా అని, ప్రజలకు ఎల్లవేళలా స్ఫూర్తిదాయకంగా ఉండాలని అన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా అమ్మవారిని అనుగ్రహించాలని ప్రార్థించారు.శుభ తెలంగాణ తో నీరుకొండ సతీష్‌బాబు మాట్లాడుతూ.ఈ దసరా మీకు వెలుగునివ్వాలని ఆకాంక్షించారు.సంతోషకరమైన సమయాల ఆశలు,చిరునవ్వులతో ఒక సంవత్సరం కలలు మీకు దసరా శుభాకాంక్షలు..

## తొర్రూర్ లో మహాత్మాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం



భారతదేశ స్వాతంత్రం కోసం శాంతియుత అహింసా మార్గంలో పోరాటం చేసి స్వాతంత్రం సాధించడంలో అమోఘమైన పాత్ర పోషించిన భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ గారిని పశ్చిమబెంగాల్లో అఖిల భారత హిందూ మహాసభ పేరుతో ఏర్పాటు చేసిన కాళికా దేవి ఉత్సవ విగ్రహం వద్ద, ఓ రాక్షసుడు ఉండే స్థానంలో మహాత్ముని విగ్రహాన్ని పెట్టి ఘోరంగా అవమానించిన సంఘటనకు నిరసనగా తొర్రూర్ లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మ గాంది విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించడం జరిగింది. మహాత్ముని అవమానించినవారు ఏ స్థాయిలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే వారి పైన కేసులు నమోదు చేసి శిక్షించకపోతే దేశవ్యాప్తంగా మహాత్మానికి జరిగిన అవమానానికి నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షులు ప్రొద్దుటూరి గౌరీశంకర్, ప్రస్తుత ప్రధాన కార్యదర్శివజినపల్లి అనిల్ కుమార్ తెలిపారు. గత కొంతకాలంగా మహాత్ముని అవమానించడమే పనిగా పెట్టుకున్న కొంతమంది తమ ఇష్టానుసారం గా వ్యవహరిస్తూ రాక్షస ఆనందాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మహాత్ముని విమర్శించడం, అవమానించడం మానకపోతే వీరితోపాటు ,సోషల్ మీడియాలో చౌకబారు పోస్టింగులు పెట్టే వారి పైన కూడా చట్టపరంగా చర్యలకు ఉపక్రమించిక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మచ్చ సోమయ్య, బిజ్జాల అనిల్ కుమార్, ఆర్యవైశ్య సేవాదళ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తల్లాడ హిరాధర్, చిదిరాల శ్రీనివాస్, జిల్లా మండల సంఘ ప్రతినిధులు వల్లపు మధు, చిదిరాల రవి, తేరాల సోమన్న, బుద్ధ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లంపి వైరస్ విషయంలో ఎలాంటి భయం అవసరం లేదు....

**డాక్టర్ కె బలిరామ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పి.వి.సి నాగారం...**





**(శుభ తెలంగాణ /కాప్రా )** దేశవ్యాప్తంగా గోవులకు లంపి వైరస్ సోకుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసింది.మేడ్చల్ జిల్లా డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో జిల్లాలోని కాప్రా మండలంలో వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన డాక్టర్ కె బలిరామ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పి.వి.సి నాగారం మరియు జి కుమార్ ఓ.ఎస్. ఈ సందర్భంగా డాక్టర్ కె బలిరామ్ మాట్లాడుతూ మండల పరిధిలో 800 గోవులకు వాక్సినేషన్ అందించడం జరిగిందని. అలాగే లంపి వైరస్ కు గురైన గోవులకు 5 రోజుల చికిత్సను అందించిన తర్వాత తిరిగి కోలుకున్నాయని అన్నారు.లంపి వైరస్ విషయంలో రైతులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని వైరస్ లక్షణాలు గనక గుర్తించినట్లయితే దగ్గరలోని పి. వి.సి కేంద్రాలకు తెలపాలని పేర్కొన్నారు....

## సింగిరెడ్డి శిరీష దసరా పండుగను పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.....



**(శుభ తెలంగాణ /ఏఎస్ రావు నగర్)** దసరా పండుగ సందర్భంగా ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి,టీపీసీసీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఏఎస్‌రావునగర్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఇక్కడ ప్రజలకు విడుదల చేసిన సందేశంలో కార్పొరేటర్ శిరీష సింగిరెడ్డి,సోమశేఖర్ రెడ్డిలు జగన్మాత ఆశీస్సులతో తెలుగు ప్రజలందరికీ సుఖశాంతులు,శాంతి,సంపదలు చేకూరాలని ఆకాంక్షిస్తూ ప్రతి కుటుంబం తమ జీవితంలోని సమస్యల సాధనలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.దేవత నుండి ఆశీర్వాదాలు కనక దుర్గ దసరా పండుగ విశిష్టతను వివరిస్తూ జగన్మాత మహిషాసురుడిని ఎలా సంహరించి,దుష్టశక్తుల పై పోరాడి దైవ శక్తులకు విజయం చేకూర్చిందో తెలియజేసేందుకు ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు.

## ఉప్పల్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఎల్ఆర్....



**(శుభ తెలంగాణ/కాప్రా )** ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ టిఆర్ఎస్ నాయకులు, బి ఎల్ ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ బండారి లక్ష్మా రెడ్డి (బి ఎల్ ఆర్) ఉప్పల్ నియోజకవర్గం మరియు తెలంగాణ ప్రజలకు గొప్ప ఆధ్యాత్మిక ప్రాముఖ్యత మరియు గొప్ప వేడుక గల పండుగ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.దసరా లక్ష్యాన్ని చేరుకునే వరకు ఎప్పటికీ వదులుకోకూడదని నొక్కి చెబుతుంది మరియు చెడుపై మంచి ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందని పునరుద్ఘాటిస్తుంది. బండారి లక్ష్మా రెడ్డి ( బి ఎల్ ఆర్ ) తెలంగాణ ప్రజలకు దీర్ఘాయువు, మంచి ఆరోగ్యం మరియు సుసంపన్నమైన జీవితాన్ని ప్రసాదించాలని దుర్గా దేవిని ప్రార్థించారు.

## ప్రకృతిలో దొరికిన సహజ సిద్ధమైన పువ్వులతో పేర్చిన బతుకమ్మ.....

- **రంగులు అద్దకుండ ప్రకృతిలో దొరికిన సహజ సిద్ధమైన పువ్వులతో పేర్చిన బతుకమ్మలకు చీరలు పంపిణీ చేసిన ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు...**

**( శుభ తెలంగాణ/పెద్దపల్లి జిల్లా)**పెద్దపల్లి నియోజకవర్గంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ ద్వారాకనగ్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా రంగులు వేయకుండ ప్రకృతిలో దొరికిన సహజ సిద్ధమైన పువ్వులతో పేర్చిన బతుకమ్మలకు న్యాచురల్ బతుకమ్మలకు ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చీరలు అందించారు.ట్రస్టు అధ్యక్షుడు సదయ్య గౌడ్ మాట్లాడుతూ గునుగు పువ్వులకు రంగులు అద్ది బతుకమ్మ పెర్చడం ద్వారా నీటి కాలుష్యం జరుగుతుంది. నీటి కాలుష్యాన్ని నివారణకు మా ట్రస్టు ద్వారా రంగులు అద్దకుండా పేర్చిన బతుకమ్మలకు గత 18 సంవత్సరాల నుండి చీరలు బహుమతి ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎలిగేటి రమేష్,బొడ్డుపల్లి సంతోష్, పొడేటీ శ్యామ్, వెంకటేష్, కాయితోజు నాగరాజు, గుడ్ల వెంకటేష్, బూర్గు నవీన్,అగుళ్ల సాగర్, బిగిలి సతీష్,పరంకుశం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రి సందర్భంగా శ్రీ దుర్గా దేవి మండపాలను దర్శించుకున్న



శ్రీ దుర్గా దేవి నవ రాత్రి ఉత్సవాలా సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షులు సామ రంగా రెడ్డి హయత్ నగర్ లోని సూర్య నగర్, శుభోదయం కాలనీ,నేతాజీ యువజన సంగం, అభ్యుదయ యువజన సంఘం, శ్రీనివాస కాలనీ,వస్పరి కాలనీ, సూర్య తేజ కాలనీ,మండల్ ఆఫీస్, పలు కాలనీలో ఏర్పాటు చేసి చేసినా అమావారి మండపాలను దర్శించుకొని వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి కృపతో హయత్ నగర్ వాసులందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లవేళలా ఆనందంగా ఉండాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులు,మహిళలు, భాజపా డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంఘీ అశోక్,గోవిందా చారి, నాయకులు సరికొండ సురేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ సాంస్కృతి సంప్రదాయం తెలిసేలా బతుకమ్మ కోలాటం



తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంలో మన తెలంగాణ సాంప్రదాయాలు సంస్కృతిని భవితరాలకు తెలియజేసేల వెంకటాపురం గ్రామానికి చెందిన కేతిరెడ్డి రంగారెడ్డి మరియు మధుకర్ రెడ్డి సహకారంతో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండయాకన్న గారి ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ రోజున నాలుగు ఉత్తమ నగదు బహుమతులు మరియు ప్రతిరోజు పిల్లలకు ప్రత్యేక బహుమతులు అదేవిధంగా సద్దుల బతుకమ్మ నాడు కూడా నాలుగు ఉత్తమ బహుమతులు రంగారెడ్డి గారి చేతుల మీదుగా కొండ యాకన్న గారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. కొండ యాకన్న గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవా ట్రస్టు ద్వారా వెంకటాపురం గ్రామంలో బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు, యువతులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ పాడుతూ బతుకమ్మల చుట్టూ చేరి చిన్న పెద్ద తేడా లేకుండ నృత్యం చేస్తూ సంబరాలు చేశారు. వెంకటాపురం గ్రామంలో రంగారెడ్డి సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు, సంస్కృతి కార్యక్రమాలు, స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇకముందు కూడా గ్రామస్తుల సహకారంతో సేవా ట్రస్ట్ ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తాను అని తెలియజేయడం జరిగింది.

# అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి

- పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం
- సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని
- టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన 61మంది సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.23.65లక్షల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు.ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్దిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్దిక ఇబ్బందులు పడుతున్న ఎనో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినిమ్షెగపర్చుకొవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,వైస్ చైర్మన్ రహత్ అలీ,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, లోకసాని తిరపతయ్య,ఎంపీపీ సలహాదారుడు బాణావత్ హన్మ నాయక్,ఏర్పుల గోవింద్ యాదవ్,నట్వ గిరిధర్,వాడిత్య దేవేందర్ వేముల రాజు,వంకునవత్ బిక్కు నాయక్,వింజమూరి రవి,బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,కలిమ్,తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం దురదృష్టకరం.

- గుండు నాగరాజు మృతి భాదాకారం కోదాడ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి.



మండల పరిధిలోని లిగుడిబండ గ్రామానికి చెందిన గుండు నాగరాజు అకాలమరణం చెందగా విషయం తెలుసుకున్న ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి వెంటనే వెళ్లి నాగరాజు మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా లిఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే నాగరాజు మృతి చెందడం బాధాకరమని నాగరాజు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వ్యక్తి గతంగానూ పార్టీ పరంగానూ ఆదుకుంటామని మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు సురేష్,కుక్కడపు ఖాజా, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు గుట్ట ఆలయంలో ఘనంగా అమ్మవారి పూజలు





**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రికకందుకూరి ప్రశాంత్ సిటీ బ్యూరో** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు 9 వ రోజు ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ పక్కన గల వెలుగు గుట్ట శ్రీ దుర్గా మల్లిఖార్జున స్వామి వారి దేవాలయం లో కొలువైన శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు దుష్ట రాక్షస సంహారం చేసే మహిషాసురమర్దని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం పంచామృతాభిషేకం, శ్రీ సూక్తము దుర్గాసూక్తము మరియు రుద్ర పారాయణతో మహాభిషేకం, మహిషాసుర మర్దిని అలంకారం,సువాసునలచే కుంకుమపూజ ,మహా మంగళ హారతి, తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగినాయి. తదనంతరం చండీ హోమం పన్నెండు గంటలకి పూర్ణాహుతి , మహా మంగళ హారతి, తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవంగా జరిగాయి. అనంతరం అన్నదాతలకు అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం ప్రదోష అర్చన లో భాగంగా గాజులతో అలంకారము, అర్చన అత్యంత కన్నుల పండుగగా జరిగింది. తదనంతరం ఊంజల్ సేవ మహా మంగళ హారతి, తీర్థప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను దేవాలయ కార్యనిర్వహణాధికారి మరియు విశేషంగా వచ్చిన భక్తుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. రేపు ఉదయం అమ్మవారు శ్రీ రాజ రాజేశ్వరీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# వి ఆర్ ఏ లకు నిత్యఅవసర సరుకులు అందజేసిన తహాశీల్దార్.

- మానవత్వం చాటుకున్న ఎమ్మార్వో అశోక్.

గూడూరు మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు జరిగే 72 వ రోజు వి. ఆర్. ఏ ల నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరు మండల వి. ఆర్. ఏ లు 72 రోజులుగా సమ్మె చేస్తున్నారు.అని వారికి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు అని గమనించి గౌరవ గూడూరు తహాశీల్దార్ మామిడి అశోక్ కుమార్ డిప్యూటీ తహాశీల్దార్ నాగరాజు సీనియర్ సహాయకులు సూరయ్య గారు, ఆర్ ఐ మల్లయ్య 40 మంది వి ఆర్ ఏ లకు నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో విఆర్ఏ జె ఏ సీ జిల్లా కో-కన్వీనర్ దారావతు జుంకిలాల్, మండల చైర్మన్ పడిగె శ్రీను, కో చైర్మన్ దారావత్ రవి, అల్లాడి శ్రీనివాస్, రాము, విష్ణు, నాగరాజు, సాలమ్మ, కౌసల్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.






# సొంత నిధులతో పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ

- డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా నాగరాణి దంపతులు...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది.జవహర్ నగర్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దసరా పండుగ కానుకగా వందమందికి డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా,నాగరాణి దంపతులు సొంత నిధులతో చీరలు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అనాది కాలం నుండి తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగకు కొత్త దుస్తులు ధరించే ఆనవాయితీ ఉందని, పారిశుద్ధ కార్మికులు కొత్త దుస్తులు ధరించి పండుగ జరుపుకోవాలని శుభ్రత, పరిశుభ్రత నినాదంలా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను గుర్తించాలన్నారు. పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ మా విధులను గుర్తించి మాకు చీరలు అందించిన డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా,నాగరాణి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విఆర్ ఏ లకు నిత్యావసర సరుకుల పంపిణి చేసిన ఆర్డిఓ



మహబూబాబాద్ జిల్లా బయ్యారం: మండలంలో గత 65 రోజులుగా విఆర్ ఏలు తమ హక్కుల సాధన కోసం నిరవదిక సమ్మె చేస్తున్న విషయం విదితమే సమ్మెలో ఉన్న 15 మంది విఆర్ ఏ లకు దసరా పండుగకు మండల తహాశీల్దార్ అనంతుల రమేష్ అద్వర్యంలో వారికి నిత్యావసర సరుకులు ఒక్కొక్కరికి 20 కేజిల బియ్యం , నూనె , సబ్బులు తదితర వస్తువులను పంపిణిచేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మహబూబాబాద్ ఆర్డి ఓ కొమురయ్య పాల్గొని మాట్లాడుతూ న్యాయ మైన డిమాండ్ల సత్వరమే పరిష్కారం కావాలని ఆకాంక్షించారు . సమ్మెలో వారికి రావల్సిన జీతం రాక పోవడం వలన దసరా పండుగ ను ఆనందంగా జరుపుకునేందుకు మా వంతు సమాయం అందచేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ రవికుమార్ , విఆర్ ఏ లు మండల అద్యక్షుడు దామోదర్ , సునిత, వెంకన్న , రాజు , తదితరులు పాల్గొన్నారు

# చిలుక నగర్లో ఘనంగా సద్దల బతుకమ్మ సంబరాలు కార్పొరేటర్ బన్నాల



చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బ్యాంక్ కాలనీ లో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటుచేసిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, చిల్కానగర్ డివిజన్లో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు ముఖ్యంగా బ్యాంక్ కాలనీలో ని బతుకమ్మ పార్కులో ఏర్పాటుచేసిన ఏర్పాట్లు అదేవిధంగా సుమారు 40 కాలనీల బస్తీల్లో కృత్రిమ సంపుల ఏర్పాట్లు చాలా బాగా ఏర్పాటు చేశారని పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు ముఖ్యంగా మహిళలు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అభినందించారు. అనంతరం మహిళలతో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ బతుకమ్మ ఆటపాటలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోకొండ జగన్ మహమూద్ పుష్ప రాజ్ శ్యామ్ బాలు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com